# మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898



ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. | సంపుటి : 02 | సంచిక : 186 | ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య. | పేజీలు : 8 | వెల రూ. 2 | మంగళవారం -06 - అక్టోంబర్ - 2026

Published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana


# రాయలసీమ పౌరుషమంటే గొడ్డలి పోట్లు కాదు.. అభివృద్ధి

## ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో అమరజీవి జలధార పథకానికి శ్రీకారం

- గొడవలు, కొట్లాటలు, గొడ్డలి పోట్లు కాకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం"
- గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులను నిర్వీర్యం చేసిందని తీవ్ర విమర్శ
- పులివెందుల, అరకులోనూ వివక్ష లేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నామని వెల్లడి
- ఇది కక్షసాధింపుల ప్రభుత్వం కాదు, ప్రజాభివృద్ధి ప్రభుత్వమని స్పష్టీకరణ
- 'హర్ ఘర్ జల్ - జలజీవన్ మిషన్'కు 2019-24 మధ్య అధికారంలో ఉన్న ప్రభుత్వం తూట్లు పొడిచింది



అమరావతి: "యుద్ధం వచ్చినప్పుడు, హద్దులు దాటినప్పుడు నా గొంతు ఎలా ఉంటుందో మీకు తెలుసు. కానీ ఇది శాంతి సమయం. ప్రజలకు అభివృద్ధి చేయాల్సిన సమయం. అందుకే రాయలసీమ పౌరుషానికి తగిన స్పీచ్ మాట్లాడట్లేదు. రాయలసీమ అభివృద్ధికి అవసరమైన విధంగా మాట్లాడుతున్నా. గొడవలు, కొట్లాటలు, గొడ్డలి పోట్లు కాకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం" అంటూ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాయలసీమ పౌరుషాన్ని ప్రస్తావిస్తూ మిగతా 2 లో



## మహిళలపై నేరాలను అరికట్టండి.. దుండగులకు వణుకు పుట్టాలి: సుప్రీంకోర్టు

- సామాజిక వ్యతిరేక శక్తుల్లో భయం సృష్టించాలని ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు సూచన
- ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో అత్యాచార ఘటనలపై సుమోటోగా విచారణ చేపట్టిన ధర్మాసనం
- నేరం జరిగాక చర్యల కన్నా నివారణే ముఖ్యమని స్పష్టం చేసిన కోర్టు
- బీట్ పెట్రోలింగ్, నిఘా పెంచాలని, చీకటి ప్రదేశాలపై దృష్టి పెట్టాలని ఆదేశం
- చట్టవిరుద్ధ తినుబండారాల కేంద్రాల వద్ద పోకిరీల ఆగడాలను అరికట్టాలని సూచన

## వివేకా హత్య, లిక్కర్ స్కామ్‌పై సమాధానం చెప్పే ధైర్యం ఉందా?



- ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో 'అమరజీవి జలధార' పథకం
- ప్రారంభించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- 90 లక్షల కుటుంబాలకు కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం
- రాయలసీమను హార్టికల్చర్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని హామీ
- వివేకా హత్య, లిక్కర్ స్కామ్, ఇసుక కుంభకోణాలపై గొడ్డలి పార్టీ అధినేత సమాధానం చెప్పాలని డిమాండ్




# భారత్-అమెరికా వాణిజ్య చర్చలపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: భారత్, అమెరికాల మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న వాణిజ్య ఒప్పంద చర్చలు దాదాపుగా తుది దశకు చేరుకున్నప్పటికీ, ప్రస్తుతం అవి ప్రతిష్టంభనలో ఉన్నట్లు కనిపిస్తున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం ప్రస్తుతం భారత్‌కు అనుకూలంగా ఉండటంతో, ఆ లోటును తగ్గించుకోవడానికి అమెరికా తీవ్రంగా ప్రయత్నిస్తోందని ఆమె వెల్లడించారు. మిగతా 2 లో

- భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో స్తబ్దత ఏర్పడిందన్న నిర్మలా సీతారామన్
- ప్రస్తుతం వాణిజ్యం భారత్‌కే అనుకూలంగా ఉందని వెల్లడి
- వాణిజ్య లోటును తగ్గించుకోవాలని అమెరికా భావిస్తోందని వ్యాఖ్య
- ఈయూ ఒప్పందాన్ని విజయవంతమైన ఉదాహరణగా చూపిన ఆర్థిక మంత్రి



## భూమిపై భారీ ఉల్కాపాతం.. వయసు లెక్కింపులో 10 కోట్ల సంవత్సరాలు తక్కువగా నిర్ధారణ

- ఒక్లహోమాలోని ఏమ్స్ ఉల్కాపాతం క్రేటర్ వయసుపై కొత్త పరిశోధన
- గత అంచనా కంటే 10 కోట్ల సంవత్సరాలు తక్కువ వయసు అని నిర్ధారణ
- గతంలో 46.7 కోట్ల ఏళ్లు కాగా, ఇప్పుడు 37 కోట్ల ఏళ్ల క్రితం ఏర్పడినట్లు గుర్తింపు
- జిర్కాన్ డేటింగ్ పద్ధతి ద్వారా శాస్త్రవేత్తల తాజా అంచనా
- భారీ జీవరాశుల వినాశనం జరిగిన కాలానికి దగ్గరగా ఈ సంఘటన

## గత ప్రభుత్వ విధ్వంసానికి పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి

### గోదావరి-కావేరి అనుసంధానమైతే రాయలసీమకు నీటి సమస్య ఉండదు

- గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తిచేస్తాం...ప్రధాని మోదీతో ఆ ప్రాజెక్టును ప్రారంభిస్తాం
- అంతిమ లబ్ధిదారుడు ఎవరో తెలిసిపోయింది
- కేంద్రం సహకారంతో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి



ప్రొద్దుటూరు: గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసి జలహారతి ఇచ్చే బాధ్యత తమదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తిచేస్తామని.. ప్రధాని మోదీతో ఆ ప్రాజెక్టును ప్రారంభిస్తామని మిగతా 2 లో

## రామప్ప సమీపంలో ఓపెన్‌కాస్ట్.. ఆపకుంటే ఉద్యమమే

### కేటీఆర్ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ

- ఆలయం పరిసరాల్లో బొగ్గుగని ప్రతిపాదన వెంటనే వెనక్కు తీసుకోవాలి
- ఒకవేళ ప్రభుత్వం ఈ మాటలు పట్టించుకోకుండా ఆలయానికి హాని చేసే ప్రయత్నాలు చేస్తే పెద్దఎత్తున ఉద్యమం చేపడతాం
- ములుగు జిల్లా, వెంకటాపూర్ గ్రామ పరిధిలో ఓపెన్ కాస్ట్‌ఏర్పాటు చేయడానికి సింగరేణి సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది



ములుగు: ప్రఖ్యాత దేవాలయం రామప్పకు సమీపంలో ఓపెన్ కాస్ట్ గని మిగతా 2 లో



## కేబీఆర్ పార్క్ చుట్టూ ఇక శాశ్వతంగా వన్‌వే జీహెచ్ఎంసీ కమిషనర్

- కేబీఆర్ పార్క్ చుట్టూ వన్‌వే ట్రాఫిక్‌ను శాశ్వతం చేసిన జీహెచ్ఎంసీ
- పాత ప్రాజెక్టులో మార్పులతో ప్రభుత్వానికి రూ.400 కోట్ల ఆదా
- నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు కొత్త స్టీల్ ఫ్లైఓవర్
- ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం
- కేబీఆర్ పార్క్ వద్ద అండర్‌పాస్ కూడా నిర్మించనున్న అధికారులు

# కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి

## బలహీన శిలల జోన్‌ను దాటిన సొరంగ తవ్వకాలు

- ఎస్ఎల్‌బీసీలో క్లిష్ట దశను అధిగమించాం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి
- గత ఐదారు నెలల్లో 700 మీటర్ల మేర పురోగతి సాధించామన్న ప్రాజెక్టు బృందం
- ఉమ్మడి నల్లగొండ జిల్లా కీలక నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్ష



హైదరాబాద్: శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్-ఎల్‌బీసీ) సొరంగం పనుల్లో అత్యంత క్లిష్టమైన భూగర్భ పరిస్థితులను అధిగమించి కీలక ముందడుగు వేశామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. గతంలో ప్రమాదం జరిగిన ప్రాంతంలోని బలహీన శిలల జోన్‌ను దాటి ముందుకు వెళ్లడంతో పనుల వేగం పెంచేందుకు మార్గం సుగమమైందన్నారు. మిగతా 2 లో

## సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ కవిత ఆందోళన



మరిన్ని డిమాండ్లు..

- జూనియర్ అసిస్టెంట్ ఖాళీలను భర్తీ చేయాలి
- విజిలెన్స్ పేరుతో ఆపిన డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలి
- ప్రతి కార్మికుడికి సొంత ఇంటి పథకం కోసం 2 గుంటల భూమి ఇవ్వాలి
- సింగరేణికి కొత్త బొగ్గు బ్లాకులు కేటాయించాలి
- సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలి

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
# మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com


## తొలిముద్ద అంగన్వాడి విద్యార్థులకు అల్పాహారం

### -కౌన్సిలర్ ఎజాజ్




వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి చిన్నారులకు బ్రేక్ ఫాస్ట్ పథకం తొలిముద్ద స్కీం లో భాగంగ పరిగి మున్సిపల్ ఇంద్ర నగర్ కాలనీలో గల అంగన్వాడి స్కూల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన 11వ వార్డు కౌన్సిలర్ ఎండి ఎజాస్ గారు మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం పిల్లలకు ఉప్మా ,కిచిడి మిక్స్ బ్రేక్ ఫాస్ట్ అని రెండు రకాలుగా ఇకనుంచి చిన్నారులకు రెడీ టు కుక్ ఫుడ్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఇది చిన్న పిల్లలకు వారి ఎదుగుదలకు తోడ్పడే ఆహారమని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్, అంగన్వాడి టీచర్ సక్కు బాయి గారు ,ఆయా అనసూయ గారు ,అంగన్వాడి చిన్నారులు, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## మహిళా సాధికారతకు పెద్దపీట
## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజల

### -చౌడపూర్ మండల్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేస్తోంది. ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళా సంఘాల ద్వారా వివిధ వ్యాపార అవకాశాలను



ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. “కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలి” అనే లక్ష్యంతో మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చౌడాపూర్ మండలంలోని సుమారు 24 గ్రామ పంచాయతీలకు 24 మహిళా సంఘాల భవనాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈరోజు చౌడాపూర్ మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. చంద్రశేఖర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఏలపాటి అశోక్ కుమార్ పాల్గొని, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏ ఈ శివ గౌడ్. పంచాయతీ కార్యదర్శి రమేష్.కుమార్ సర్పంచ్ పరిగి నవీన్ కుమార్, ఉప సర్పంచ్ బ్యాగరి రాజు పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య , మరికల్ గ్రామ పెద్దలు నర్సింహారెడ్డి, చౌడాపూర్ మండల ప్రధాన కార్యదర్శి రాము, జమ్మె నర్సింహులు, రాజు గౌడ్, యాదయ్య, కొకటం శివకుమార్, గోపాల్, గ్రామ కమిటీ అధ్యక్షులు యాదయ్య శ్రీను. ఇతర నాయకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వన్యప్రాణులపై అవగాహన సదస్సు




తాళ్లరేవు, మహి న్యూస్, అక్టోబర్ 6: వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు చొల్లంగిపేట అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పి. ప్రశాంతకుమారి అధ్యక్షతన జరిగిన ఈ



సదస్సులో విద్యార్థులకు వన్యప్రాణుల ఆవశ్యకత, పర్యావరణ సమతుల్యతలో వాటి ప్రాధాన్యత, వన్యప్రాణుల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్‌బీఓ కె. మహేష్ మాట్లాడుతూ.. ప్రకృతిలో ప్రతి జీవికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని, వన్యప్రాణులు అంతరించిపోకుండా వాటి ఆవాసాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ముఖ్యంగా ఫిషింగ్ క్యాట్‌ను మడ అడవుల రారాజుగా ఎందుకు పిలుస్తారు, మడ అడవుల పర్యావరణ వ్యవస్థలో దాని పాత్ర ఏమిటనే అంశాలను విద్యార్థులకు వివరించారు. అలాగే పులులు, ఇతర వన్యప్రాణుల జీవన విధానం, వాటి ఆవాసాలు, ఎదుర్కొంటున్న ముప్పులు, సంరక్షణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. వన్యప్రాణులను కాపాడటం అంటే కేవలం జంతువులను రక్షించడం మాత్రమే కాకుండా.. ప్రకృతి, పర్యావరణాన్ని కాపాడుకోవడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎఫ్‌బీఓలు గోపినాగేంద్ర కుమార్, ధనలక్ష్మి, సంధ్యారాణి, పాఠశాల ఉపాధ్యాయులు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించిన పలు అంశాలను తెలుసుకున్నారు.

## పాల కనకదుర్గమ్మ ఆలయంలో పందిరి రాట ముహూర్తం



యానాం, మహి న్యూస్, అక్టోబర్ 6: యానాం నుంచి గిరియాంపేట వెళ్లే మార్గంలో పి.మల్లవరం శివారు గ్రాంటు ఓఎన్జీసీ వద్ద వేంచేసి ఉన్న శ్రీ పాల కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రుల పందిరి రాట ముహూర్తం సోమవారం ఉదయం 8.33 గంటలకు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రాయప్రోలు కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో ముహూర్త కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవా సభ్యులతో పాటు గ్రాంటు, గిరియాంపేట, సావిత్రినగర్, గాడిమోగ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఉమెన్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన :-జిల్లా ఎస్పీ స్నేహ మెహరా

వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): వార్షిక తనిఖీల్లో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, సోమవారం జిల్లా ఉమెన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను, స్టేషన్ నిర్వహణను, రికార్డుల నిర్వహణ తీరును, కేసుల దర్యాప్తు పురోగతిని, పెండింగ్ కేసుల వివరాలను, ఫిర్యాదుల పరిష్కార స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలిస్తూ దర్యాప్తు ఏ దశలో ఉందనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు సంబంధించిన కేసుల్లో సత్వర స్పందన, సమర్థవంతమైన దర్యాప్తు, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వారి నుంచి వచ్చే ఫిర్యాదులను సున్నితంగా స్వీకరించి, బాధితులకు అవసరమైన సహాయ సహకారాలను అందించాలని సూచించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తును వేగవంతం చేసి నిర్దేశిత సమయంలో కేసులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడంతో



తదితర పోలీస్ సాంకేతిక వ్యవస్థలను సక్రమంగా ఉపయోగించాలని సూచించారు. స్టేషన్‌లోని రికార్డులు, కేసు డైరీలు, రిజిస్టర్లు, ఫిర్యాదుల నమోదు, దర్యాప్తు పత్రాలు తదితరాలను పరిశీలించిన ఎస్పీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంచాలని, ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ గారు పరిశుభ్రత, సిబ్బంది విధుల నిర్వహణ, స్టేషన్‌లోని మౌలిక సదుపాయాలు తదితర అంశాలను కూడా పరిశీలించారు. విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, ప్రజలతో ముఖ్యంగా మహిళలతో స్నేహపూర్వకంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలకు పోలీస్ శాఖపై మరింత నమ్మకం కలిగేలా విమెన్ ఫ్రెండ్లీ పోలీసింగ్కు ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళలు తమ సమస్యలను ఎలాంటి భయాందోళన లేకుండా పోలీసులను ఆశ్రయించే విధంగా నమ్మకమైన వాతావరణాన్ని కల్పించాలని ఎస్పీ సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ వారి విధులు, ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరమైన సదుపాయాల గురించి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రామ్ నాయక్, ఎస్ఐ అనిత, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుదుచ్చేరి రహదారి అభివృద్ధికి అదనపు నిధులు కోరిన మంత్రి మల్లాడి

### గడ్కరీకి సీఎం రంగస్వామి లేఖ అందజేత.

యానం,( పుదుచ్చేరి),మహి న్యూస్, అక్టోబర్ 6: గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో జరుగుతున్న రెండు రోజుల రోడ్డు రవాణా, జాతీయ రహదారుల సదస్సులో పుదుచ్చేరి ప్రజా పనుల శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి రాసిన లేఖను కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి మల్లాడి కృష్ణారావు అందజేశారు. పుదుచ్చేరి, కారైకాల్, యానాం ప్రాంతాల్లో కొనసాగుతున్న రహదారి అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రంగస్వామి కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా పుదుచ్చేరిలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఇందిరాగాంధీ చౌక్ నుంచి రాజీవ్ గాంధీ చౌక్ వరకు నిర్మించనున్న ఫ్లైఓవర్‌కు రూ.436.18 కోట్లు మంజూరు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పుదుచ్చేరి నుంచి కడలూరు సరిహద్దులోని ముల్లోడై వరకు ఉన్న 13.30 కిలోమీటర్ల రహదారిని నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడంతో పాటు, 2.6 కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్ నిర్మాణానికి ఇప్పటికే రూ.650 కోట్లు మంజూరయ్యాయి. అయితే వారాంతాల్లో పుదుచ్చేరికి పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలివస్తుండటంతో ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగుతోందని సీఎం రంగస్వామి కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో



ఉంచుకుని 2.6 కిలోమీటర్లుగా ప్రతిపాదించిన ఫ్లైఓవర్‌ను మొత్తం 13.30 కిలోమీటర్ల మేర నిర్మించాలని కోరారు. ఇందుకోసం అదనంగా రూ.1,500 కోట్ల నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే యానాంలో మత్స్యశాఖ కార్యాలయం నుంచి జాతీయ రహదారిని అనుసంధానించే రహదారి అభివృద్ధి పనులకు రూ.8.89 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రంగస్వామి కోరారు. యానాం ప్రాంతంలో రహదారి మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కూడా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే కేంద్రం నిధులు మంజూరు చేసిన రహదారి అభివృద్ధి పనులను మంత్రి మల్లాడి కృష్ణారావు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రంగస్వామి తెలిపారు. ముఖ్యమంత్రి రంగస్వామి చేసిన ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. సంబంధిత అంశాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను కేంద్ర మంత్రి ఆదేశించినట్లు చెప్పారు. ఈ అంశాలపై అక్టోబర్ 6న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ప్రత్యేకంగా సమావేశమై పుదుచ్చేరి రహదారి అభివృద్ధి ప్రాజెక్టులు, అదనపు నిధుల అవసరంపై మరింత వివరంగా చర్చించనున్నట్లు మంత్రి మల్లాడి కృష్ణారావు వెల్లడించారు. అదేవిధంగా ఢిల్లీలో జరగనున్న జీఎస్టీ సమావేశంలో ముఖ్యమంత్రి రంగస్వామి తరఫున పాల్గొనేందుకు గుజరాత్ నుంచి ఢిల్లీ వెళ్లిన మంత్రి మల్లాడి కృష్ణారావు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మరోసారి భేటీ కానున్నారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి, కారైకాల్, యానాం ప్రాంతాల్లో చేపడుతున్న రహదారి అభివృద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టులు, అదనపు నిధుల మంజూరు తదితర అంశాలపై చర్చించనున్నారు.

## సుంకరపాలెంలో ఘనంగా 75వ గణపతి నవరాత్రి మహోత్సవాల ముగింపు

### భారీ అన్న సమారాధనలో పాల్గొన్న 5 వేల మందికి పైగా భక్తులు

తాళ్ళరేవు, మహిన్యూస్, అక్టోబర్ 6: తాళ్లరేవు మండలం సుంకరపాలెం గ్రామంలో కొలువై ఉన్న పురాతన ఆలయమైన శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి 75వ గణపతి నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆదివారం స్వామివారి ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 75వ గణపతి నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. స్వామివారిని దర్శించుకునేందుకు




ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, స్వామివారి దర్శనాల అనంతరం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ భారీ అన్న సమారాధన కార్యక్రమంలో సుమారు 5,000 మందికి పైగా భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. స్వామివారి నామస్మరణలు, భక్తుల సందడితో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. 75వ గణపతి నవరాత్రి మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టిన శ్రీ లక్ష్మీ గణపతి వర్తక సంఘం సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో నరహరిశెట్టి వీరబాబు, మాగాపు శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి విఘ్నేశ్వర రావు, పెద్దిరెడ్డి రవికుమార్, నరహరిశెట్టి శ్రీనివాస్, కామిరెడ్డి వీరబాబు, నందికొల్ల సత్తిబాబు, పెన్నాడ బాబురావు, మాగాపు చంద్రశేఖర్, మాగాపు లోవరాజు, నరహరిశెట్టి గణేష్, మాకిరెడ్డి సత్తిబాబు, మోపురి శ్రీనివాసరావు, నందికొల్ల వీరబాబు, నల్ల రమణ, తోట నారాయణరావు, పోలిశెట్టి చిట్టినాయుడు, కొప్పిశెట్టి బుజ్జి, నందికొల్ల శ్రీనివాస్, నరహరిశెట్టి గణేష్, పేరాబత్తుల సుబ్రహ్మణ్యేశ్వర రావు, శ్రీ లక్ష్మీ గణపతి వర్తక సంఘం సభ్యులు, సనాతన ధర్మం సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. 75వ గణపతి నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన ఈ భారీ అన్న సమారాధన కార్యక్రమం గ్రామంలో భక్తి, ఆధ్యాత్మికత, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచింది.

## బాధిత కుటుంబాలకు అండగా జనసేన

### రెండు కుటుంబాలకు నెలకు సరిపడే కిరాణా, కాయగూరలు అందజేత



తాళ్లరేవు మహి న్యూస్ అక్టోబర్ 05:: తాళ్ళరేవు పంచాయతి పరిధిలోని రెండు బాధిత కుటుంబాలకు జనసేన పార్టీ ఆపన హస్తం అందించింది. స్థానిక శ్రీరామనగర్ కు చెందిన. ఒడిసిలేటి శ్రీనివాస్ భార్య వెంకటలక్ష్మి తీవ్ర అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొన్న తాళ్ళరేవు జనసేన పార్టీ నాయకులు నెల రోజులకు సరిపడా 26 కిలోల బియ్యం, కిరాణా, కాయగూరలు అందజేశారు. ఆ కుటుంబ సభ్యులు సంతోషించి జనసేన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తాళ్లరేవు పంచాయతీ, రెడ్డివారి పేటకు చెందిన రెడ్డి సురేష్ తాపీ పని చేస్తూ పిట్ట గోడ పైనుంచి జారి పడటం వల్ల వారి వెన్నుపూసకు బలమైన దెబ్బ తగలడం వల్ల ఎటువంటి పనిచేయడానికి అవకాశం లేకుండా పోయారు. ఈ విషయం కూడా తాళ్లరేవు జనసేన పార్టీ నాయకులకు తెలిసి వారి కుటుంబానికి నెల రోజులకు సరిపడా ఒక రైస్ బ్యాగు, కాయగూరలు, కిరాణా అందించారు. రెడ్డి సురేష్ కుటుంబం జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అత్తిలి బాబురావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొండిశెట్టి ఈశ్వరరావు, పోతుల రాజు, బొంతు శ్రీను, బోనం శ్రీనివాసు, కోసూరి రామారావు, కొటికలపూడి దుర్గాప్రసాద్, కొత్తర ధనుంజయ, సుందరపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల దర్యాప్తులో జాగిలం కీలకం

### జిల్లాకు ప్రత్యేక శిక్షణ పొందిన పోలీసు జాగిలం.



ముమ్మిడివరం, మహి న్యూస్, అక్టోబర్ 6: విజయవాడలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీసు జాగిలాన్ని జిల్లాకు కేటాయించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. జిల్లాకు కొత్తగా వచ్చిన జాగిలానికి జిల్లా ఎస్పీ రాహుల్ మీనా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. వివిధ రకాల నేరాల దర్యాప్తులో సమర్థవంతంగా పనిచేసేలా విజయవాడలో పోలీసు జాగిలాలకు ప్రత్యేక శిక్షణ అందించి జిల్లాలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాకు కూడా ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలాన్ని కేటాయించినట్లు పేర్కొన్నారు. నేరాల దర్యాప్తును మరింత సమర్థవంతంగా నిర్వహించడంలో పోలీసు జాగిలాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్పీ



తెలిపారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, హత్యలు, ఇతర తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తులో జాగిలాల ద్వారా కీలక ఆధారాలు, సమాచారాన్ని గుర్తించే అవకాశం ఉంటుందని వివరించారు. జిల్లాకు కేటాయించిన జాగిలానికి అవసరమైన అన్ని సౌకర్యాలను పోలీసు శాఖ తరఫున సమకూర్చినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో వివిధ నేరాల దర్యాప్తులో జాగిలాన్ని సమర్థవంతంగా వినియోగించి కేసుల దర్యాప్తును మరింత పటిష్టంగా నిర్వహిస్తామని వెల్లడించారు.

## రీ-సర్వేతో భూ హక్కులకు భరోసా

### రాజముద్రతో నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



తాళ్లరేవు, మహి న్యూస్, అక్టోబర్ 6: కూటమి ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం తాళ్లరేవు మండలంలోని పటవల, పి.మల్లవరం గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ.. రైతుల భూ హక్కులకు మరింత భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ-సర్వే ప్రక్రియలో అనేక తప్పిదాలు చోటుచేసుకున్నాయని, వాటి కారణంగా రైతులు పలు రెవెన్యూ సమస్యలను ఎదుర్కొన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అందులో భాగంగానే రీ-సర్వే ప్రక్రియను చేపట్టి, భూముల వివరాలను పక్కాగా నమోదు చేసే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రీ-సర్వే అనంతరం భూ హక్కులకు సంబంధించిన వివరాలను స్పష్టంగా నమోదు చేసి, రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన హక్కులు, వివరాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రెవెన్యూ సేవలను మరింత సులభతరం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. భూ హక్కులకు శాశ్వత భరోసా కల్పించడంతో పాటు, రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకతను పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నూతన పట్టాదారు పాసుపుస్తకాలు అందుకున్న రైతులు సంతోషం వ్యక్తం చేశారు. తమ భూములకు సంబంధించిన హక్కులు మరింత స్పష్టంగా ఉండేందుకు ఈ పాసుపుస్తకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ధూళిపూడి వెంకటరమణ, టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, భాస్కరరాజు, తహసీల్దార్ గొల్లపల్లి రామ వీరభద్రరావు, విళ్ళ సత్యనారాయణ, వుంగరాల కృష్ణ, సుబ్బారావు, రంగా, సత్తిబాబు, పెచ్చెట్టి శ్రీలక్ష్మి శ్రీనివాస్, పితాని విష్ణు సత్యవతి, చప్పిడి లక్ష్మి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# అలంకారాయునిపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

## పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు







అనంతపురం, అక్టోబర్ 5: (మహి న్యూస్): సింగనమల మండలంలోని అలంకారాయునిపేటలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్. రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ బీకే. పార్థసారథి, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తదితరులు పాల్గొన్నారు. అలంకారాయునిపేటలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు ప్రారంభించి, ఆయా కార్యక్రమాల వివరాలను పరిశీలించారు.

# పీజీఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలి

## పీజీఆర్ఎస్‌కు 473 అర్జీలు.. గడువులోగా పరిష్కరించాలి



అనంతపురం, అక్టోబర్ 5: (మహి న్యూస్): పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించే ప్రతి దరఖాస్తును నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్ష నిర్వహించి, అర్జీల పరిష్కారంపై పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పారదర్శకంగా విచారణ నిర్వహించి, అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా బాధితుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 473 అర్జీలు అందాయి. వీటిలో 278 రెవెన్యూ సంబంధిత అర్జీలు, 195 సాధారణ అర్జీలు ఉన్నాయి. అన్ని అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్, డీఆర్ఓ ఏ. మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, కిరణ్మయి, వెంకట నారాయణ, రమేష్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# ఈ నెల 14, 15న పెన్షన్, జీపీఎఫ్ అదాలత్

## అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహణ

## ఉద్యోగులు, పెన్షనర్లు సమస్యలను పరిష్కరించుకోవాలి




అనంతపురం, అక్టోబర్ 5: (మహి న్యూస్): పెన్షన్, సాధారణ భవిష్య నిధి (జీపీఎఫ్), పదవీ విరమణ సేవలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14, 15 తేదీల్లో అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్ అండ్ ఎంటైటిల్మెంట్స్) ఎస్. శాంతిప్రియ తెలిపారు. పెన్షన్, జీపీఎఫ్‌కు సంబంధించిన సమస్యలపై తక్షణ మార్గదర్శకత్వం, ఫిర్యాదుల పరిష్కారం, అవసరమైన సహకారం అందించడమే అదాలత్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలతో మెరుగైన సమన్వయం, డిజిటల్ పాలన ద్వారా పదవీ విరమణ ప్రయోజనాలను సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్‌తో పాటు సీనియర్ అధికారులు పెన్షనర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులు (డీడీవోలు), పెన్షన్ మంజూరు చేసే అధికారులు (పీఎస్ఏలు)తో నేరుగా మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. అనంతపురం, శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, డీడీవోలు, పీఎస్ఏలు ఈ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని తమ పెన్షన్, జీపీఎఫ్, పదవీ విరమణ సేవలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె కోరారు.

# ఈ-పంట నమోదు 100 శాతం పూర్తి చేయాలి

## జల్ జీవన్ మిషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## పంట నష్టపరిహారం అందాలంటే ఈ-పంట నమోదు తప్పనిసరి: కలెక్టర్ ఓ. ఆనంద్



అనంతపురం, అక్టోబర్ 5: (మహి న్యూస్): జిల్లాలో రైతులు సాగు చేసిన ప్రతి పంటను ఈ-పంటలో 100 శాతం నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి తమ పంట ఈ-పంటలో నమోదు కాలేదన్న ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ-పంట నమోదు, తాగునీటి సమస్యలు, గ్రామీణ ఉపాధి పనులు, పాఠశాల విద్య తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు సాగు చేసిన ప్రతి పంటకు నష్టపరిహారం అందాలంటే ఈ-పంట నమోదు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఏ రైతు పంట కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. వ్యవసాయ పనులు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి పనులు అందుబాటులో ఉండేలా ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.



### ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్

జల్ జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పంపింగ్ కేంద్రాల నుంచి ఇళ్ల వరకు నీటి సరఫరా పైపులైన్లలో ఎక్కడా లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సచివాలయాల వారీగా తాగునీటి పథకాల అమలును పర్యవేక్షిస్తూ, క్రమం తప్పకుండా తాగునీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి సాలు రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శైలజ, డ్వామా పీడీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టీసీఎస్‌లో ఉద్యోగ అవకాశాలు

## అక్టోబర్ 7న అనంతపురంలో వాక్-ఇన్ డ్రైవ్

## 2025, 2026 బ్యాచ్‌ల ఫుల్‌టైమ్ గ్రాడ్యుయేట్లకు అవకాశం

## బీకాం, బీఏ, బీబీఏ, బీబీఎం, బీఎంఎస్, బీఏఎఫ్, బీబీఐ, బీఎస్సీ అభ్యర్థులు అర్హులు

## అనుభవం: 0-6 నెలలు

అనంతపురం, అక్టోబర్ 5: (మహి న్యూస్): టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)లో ఉద్యోగాల భర్తీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో అక్టోబర్ 7న వాక్-ఇన్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు అనంతపురంలోని శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రోటరీపురం గ్రామం, బీకే సముద్రం మండలంలో వాక్-ఇన్ డ్రైవ్ నిర్వహించనున్నారు.




### ఉద్యోగ వివరాలు

ఉద్యోగ హోదా: బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్స్ - డేటా ప్రాసెసింగ్ (ట్రాన్సాక్షన్స్)

అనుభవం: 0-6 నెలలు

2025, 2026 బ్యాచ్‌లకు చెందిన ఫుల్‌టైమ్ గ్రాడ్యుయేట్లు అర్హులు. బీకాం, బీఏ, బీబీఏ, బీబీఎం, బీఎంఎస్, బీఏఎఫ్, బీబీఐ, బీఎస్సీ విద్యార్హతలు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. సీఎస్, ఐటీ మినహా ఇతర అర్హతలు పరిగణనలోకి తీసుకుంటారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా కళాశాల నుంచి డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. అభ్యర్థుల అత్యధిక విద్యార్హత గ్రాడ్యుయేషన్ మాత్రమే అయి ఉండాలి. ఎంపిక ప్రక్రియలో ఆప్టిట్యూడ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఉంటాయి. ఏ షిఫ్ట్‌లోనైనా పనిచేయడానికి అభ్యర్థులు సిద్ధంగా ఉండాలి.

### తీసుకురావాల్సిన పత్రాలు

అభ్యర్థులు అప్‌డేట్ చేసిన రెజ్యూమ్, ప్రభుత్వ గుర్తింపు కార్డు, విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్, స్కాన్ చేసిన పత్రాలు, టీసీఎస్ అప్లికేషన్ ఫారం తీసుకురావాలి. ఆధార్ కార్డులో ఉన్న పేరు, పుట్టిన తేదీ, చిరునామా వివరాలకు అనుగుణంగా దరఖాస్తు వివరాలు నమోదు చేయాలని అధికారులు సూచించారు. అభ్యర్థులు తమ ప్రొఫైల్‌ను బీపీఎస్ కేటగిరీ కింద రిజిస్టర్ చేసుకుని తదుపరి ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత నిర్ణీత తేదీ, సమయానికి అవసరమైన విద్యార్హత ధ్రువపత్రాలతో వాక్-ఇన్ డ్రైవ్‌కు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులు కోరారు. మరిన్ని వివరాలకు ఏపీ నైపుణ్యం పోర్టల్‌ను సంప్రదించాలని సూచించారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ కార్యాచరణ

## ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియ చేపట్టాలి

## ఎలక్షన్ అధికారులకు సీడీఎంఏ డా. సంపత్ కుమార్ ఆదేశాలు






అనంతపురం, అక్టోబర్ 5: (మహి న్యూస్): సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026 నిర్వహణకు సంబంధించి ఎన్నికల ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ డా. సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. అనంతపురంలోని నీలం రాజశేఖర్ రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో సోమవారం సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026పై ప్రాంతీయ స్థాయి సమీక్ష సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీడీఎంఏ డా. సంపత్ కుమార్ ఎన్నికల నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం అదనపు డైరెక్టర్ రవీంద్రబాబు ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన సమీక్షలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను అధికారులకు వివరించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్ల వర్గీకరణ ప్రక్రియ పూర్తయిందని, తదుపరి ప్రక్రియను నిబంధనల మేరకు నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే రిటర్నింగ్ అధికారులు పాటించాల్సిన నిబంధనలను వివరించారు. అభ్యర్థులు ఫారం--3లో నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని, సాధారణ అభ్యర్థులు రూ.5,000, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.2,500 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రిజర్వు వార్డులకు సంబంధించిన కుల ధృవీకరణ పత్రం, ఆస్తులు--అప్పులు, క్రిమినల్ కేసులకు సంబంధించిన అఫిడవిట్, ఓటరు జాబితాలో పేరు ఉన్నట్లు ధృవీకరణ పత్రాలను నామినేషన్‌తో జత చేయాలని సూచించారు. నామినేషన్లను ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల దాఖలు గడువు ముగిసిన మరుసటి రోజు పరిశీలన నిర్వహించాలని, పత్రాల్లో లోపాలు లేదా అఫిడవిట్‌లో తప్పులు ఉంటే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశీలన అనంతరం ఉపసంహరణ ప్రక్రియ, అనంతరం తుది అభ్యర్థుల జాబితా ప్రకటించడం, గుర్తుల కేటాయింపు వంటి అంశాలను కూడా వివరించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశను పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సీడీఎంఏ డా. సంపత్ కుమార్ అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి కమిషనర్ ఎం. జయకృష్ణ, అనంతపురం ఆర్‌డీఎంఏ నాగరాజు, ఏపీఎఫ్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ విశ్వనాథ్, అనంతపురం కమిషనర్ ఎం. జస్వంత్ రావు, కర్నూలు కమిషనర్ చల్లా ఓబులేసు, చిత్తూరు కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి, కడప కమిషనర్ భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు, డ్రాప్‌అవుట్లపై ప్రత్యేక దృష్టి

## పదో తరగతి ఫలితాల మెరుగుదలకు డివిజన్ వారీగా కార్యాచరణ

## ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు రెండు మెగా జాబ్ మేళాలు నిర్వహించాలి: కలెక్టర్ డా. ఏ. సిరి




కర్నూలు, అక్టోబర్ 5: (మహి న్యూస్): పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, డ్రాప్‌అవుట్లు, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ, నైపుణ్యాభివృద్ధి, అక్షరాంధ్ర తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలకు హాజరుకాని విద్యార్థులు, ఈ విద్యా సంవత్సరంలో చదువు మానేసిన పిల్లల వివరాలను తరగతుల వారీగా సిద్ధం చేయాలని ఆదేశించారు. సుమారు 41 వేల మంది పాఠశాలలకు వెలుపల ఉన్న పిల్లలను గుర్తించినట్లు అధికారులు వివరించగా, వారి వయస్సు, ప్రస్తుత స్థితి, పదో తరగతి పూర్తి చేసిన వారు, వివాహమైన వారు తదితర వివరాలను వర్గీకరించి వాస్తవ పరిస్థితిని వెల్లడించాలని సూచించారు.

పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక కార్యాచరణ

పదో తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు డివిజన్ వారీగా ప్రత్యేక సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలలో ఏ సబ్జెక్టులో విద్యార్థులు వెనుకబడి ఉన్నారో గుర్తించి, ప్రత్యేక తరగతులు, పునశ్చరణ, సందేహ నివృత్తి తరగతులు నిర్వహించాలన్నారు. ప్రతిరోజూ విద్యార్థుల పురోగతిని అంచనా వేయడంతో పాటు స్టడీ అవర్స్, స్లిప్ టెస్టులు, రివిజన్ క్లాసులు క్రమం తప్పకుండా జరిగేలా ఎంఈఓలు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన స్లిప్ టెస్ట్ ఫలితాలు, తక్కువ మార్కులు సాధిస్తున్న విద్యార్థుల జాబితా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎఫ్ఏ-1 మార్కుల నమోదు పూర్తయిందని, అక్టోబర్ 20 నుంచి ఎఫ్ఏ-2 ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు వెనుకబడిన సబ్జెక్టులను ముందుగానే గుర్తించి అవసరమైన రివిజన్, డౌట్ క్లాసులు నిర్వహించాలని తెలిపారు. పదో తరగతిలో 61 నుంచి 100 మార్కులు సాధించే విద్యార్థులను 'షైనింగ్ స్టార్స్'గా గుర్తిస్తారని, వారి సంఖ్యను పెంచేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.

అక్షరాంధ్ర, లీప్ యాప్‌పై దృష్టి

లీప్ యాప్ డౌన్‌లోడ్ లక్ష్యాలను మారుమూల ప్రాంతాల్లో సైతం సాధిస్తున్న నేపథ్యంలో జిల్లాలో పెండింగ్ అంశాలను పరిష్కరించి 100 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆటిజం కేంద్రాల నిర్మాణ పనులను నవంబర్‌లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో కర్నూలు జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గతంలో అక్షరాస్యత కార్యక్రమాల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అదే స్థాయి ఫలితాలను కొనసాగించాలని సూచించారు.



### జాబ్ మేళాల సంఖ్య పెంచాలి

నైపుణ్యాభివృద్ధిలో భాగంగా పీఎం విశ్వకర్మ పథకం అమలును మరింత విస్తరించాలని కలెక్టర్ ఆదేశించారు. తక్కువ పురోగతి ఉన్న ప్రాంతాల్లో వేగం పెంచాలని సూచించారు. నిరుద్యోగ యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేలా జాబ్ మేళాల సంఖ్యను పెంచాలని, ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు రెండు మెగా జాబ్ మేళాలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం ద్వారా యువతకు పరిశ్రమల్లో ప్రాక్టికల్ అనుభవం, స్టైపెండ్‌తో పాటు భవిష్యత్ ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సర్వశిక్ష అభియాన్ పీఓ లోకరాజ్, ఆర్ఐఓ లాలప్ప, ఉపాధి కల్పన అధికారి దీప్తి, అడల్ట్ ఎడ్యుకేషన్ డీడీ చంద్రశేఖర్‌రెడ్డి, నైపుణ్యాభివృద్ధి అధికారి రాజ్‌కుమార్, రాయలసీమ యూనివర్సిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com


## మానసిక ఆరోగ్య అవగాహన వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

### అక్టోబర్ 10 వరకు మానసిక ఆరోగ్య వారోత్సవాలు



గుంటూరు, అక్టోబర్ 5: (మహి న్యూస్): సమాజంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచడం, మానసిక సమస్యలపై ఉన్న అపోహలను తొలగించడమే లక్ష్యంగా అక్టోబర్ 4 నుంచి 10వ తేదీ వరకు ప్రపంచ మానసిక ఆరోగ్య అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో వారోత్సవాల ప్రత్యేక పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ ఏడాది “జీవిత అనుభవాలను విందాం: నిజమైన గొంతుకలు -- నిజమైన మార్పు” అనే అంశంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో కీలకమన్నారు. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలతో బాధపడుతున్న వారిని చులకనగా చూడకుండా, వారి బాధలను ఆలకించి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మానసిక సమస్యలు ఉన్నవారు ఎలాంటి సంకోచం లేకుండా నిపుణుల సహాయం తీసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యాసంస్థల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సమగ్ర వైద్యశాల మానసిక ఆరోగ్య విభాగాధిపతి డా. ఉమా జ్యోతి మాట్లాడుతూ ఆసుపత్రిలో బాలలు, కౌమార వెల్‌నెస్ క్లినిక్, వృద్ధుల మానసిక ఆరోగ్య సంరక్షణ, కమ్యూనిటీ అవుట్‌రీచ్, వ్యసన విముక్తి కేంద్రం, టెలి-మానస్ 14416 సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సామాజిక పరిస్థితుల కారణంగా కొందరు వైద్యులను సంప్రదించేందుకు సంకోచిస్తున్నారని, ఈ అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మానసిక ఆరోగ్య విభాగం సహ ఆచార్యులు డా. వి.వి. కిరణ్, సహాయ ఆచార్యులు డా. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌కు 595 అర్జీలు

### అర్జీదారుల సంతృప్తి మేరకు సమస్యలను పరిష్కరించాలి: కలెక్టర్



గుంటూరు, అక్టోబర్ 5: (మహి న్యూస్): ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందిన ప్రతి అర్జీని అర్జీదారుల సంతృప్తి మేరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వయోవృద్ధులు, దివ్యాంగుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని, సంబంధిత శాఖల అధికారులు ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా పీజీఆర్ఎస్‌కు మొత్తం 595 అర్జీలు అందాయి. ఇందులో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 360, పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయంలో 159, గుంటూరు రెవెన్యూ డివిజన్‌లో 8, తెనాలి రెవెన్యూ డివిజన్‌లో 34, గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 26, ఇతర మున్సిపాలిటీల పరిధిలో 8 అర్జీలు అందాయి. పింఛన్లు, రేషన్ కార్డులు, గృహాల మంజూరు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్‌ఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, జిల్లా అటవీ అధికారి ఎం. హిమశైలజ, జెడ్పీ సీఈఓ వి. జ్యోతిబసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగసాయి కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జాగృతి పోటీల్లో విజేతలకు బహుమతులు

### విద్యార్థుల్లో నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించడమే లక్ష్యం



మాచర్ల, అక్టోబర్ 5: (మహి న్యూస్): స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రామకృష్ణ మఠం, రాజమండ్రి వారి సౌజన్యంతో శ్రీరామకృష్ణ సేవా సమితి, మాచర్ల ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు జాగృతి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మాచర్ల కస్తూరిబా గాంధీ పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జాగృతి పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి కలిసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా దిశా కమిటీ సభ్యులు, స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే దేశభక్తి, క్రమశిక్షణతో పాటు నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాల, కళాశాలలో ‘వివేకానంద ఫర్ యూత్’ పుస్తకాన్ని ఆధారంగా చేసుకుని జాగృతి పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో విలువలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహాత్ములు కలలుగన్న నవభారత నిర్మాణం విద్యార్థుల ద్వారానే సాధ్యమవుతుందని, నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉన్నందున త్యాగం, సేవా దృక్పథంతో దేశ అభివృద్ధికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్. ప్రసన్నకుమారి, ఎల్. శివలింగమ్మ, బి. ఉదయరాణి, ఎస్. నాగమణి, పి. రాజ్ మేరీ, సీహెచ్. లీల, బి. కరుణ, ప్రవంతి, సుజాత తదితరులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రజలు కళ్లల్లో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం..!

### పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే..!



వెల్దుర్తి అక్టోబర్ 05: (మహి న్యూస్ ): కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలనలో రాష్ట్ర ప్రజల కళ్లల్లో ఆనందం చూసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. సోమవారం మండల పరిధిలోని గుండ్లపాడు, ఉప్పలపాడు గ్రామాల్లో పర్యటించి.., మీ భూమి మీ హక్కు పథకంలో భాగంగా భూములు రీ-సర్వే ద్వారా మంజూరైన రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేశారు. గుండ్లపాడు గ్రామంలో 1250, ఉప్పలపాడు గ్రామంలో 980 పట్టదారు పాసుపుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., వైసీపీ హయంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో రైతుల భూములను బ్యాంకులో తాకట్టుపెట్టేందుకు కుట్రలు చేశారని.., పట్టాదారుల పాసుపుస్తకాలు.., పొలం గెట్టు రాళ్లలపై జగన్ బొమ్మ వేసుకుని దోచుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే ఎవరి భూమికి వారే వారసులు కావాలని మీ భూమి మీ హక్కు నినాదంతో రీ సర్వే విధానాన్ని మొదలుపెట్టి.., భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రజల ఆస్తులను కాపాడుతోందని వివరించారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ.., జగన్ రెడ్డి రద్దు చేసిన 33 రైతు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు తిరిగి పునరుద్దరించారని గుర్తు చేశారు. తాగు, సాగు నీటి ప్రాజెక్టులను అంత్యంత ప్రాధాన్య క్రమంలో తీసుకున్నామని జల్ జీవన్ మిషన్, వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణాలతో ఈ ప్రాంత రూపురేకలు మారిపోతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.క్షమారాణి,డిప్యూటి తహశీల్దార్ రాజశేఖర్ నాయక్, టీడీపీ నాయకులు సామినేని నరసయ్య, రాజబోయిన మధు, కుర్రి శివారెడ్డి, కల్లం రామాంజిరెడ్డి, జూలకంటి చిరంజీవి రెడ్డి, సాతులూరి కుమార్, నర్రా గుర్వారెడ్డి, తోట వీరాంజి, డొంగరి చిన నాగయ్య, సామీ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

### వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్ కృతిక శుక్లా

నరసరావుపేట, అక్టోబర్ 5: (మహి న్యూస్): సుదూర ప్రాంతాల నుంచి సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీదారుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



ఆదేశించారు. ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) హాలులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, డీఆర్‌ఓ అద్దయ్య, డీపీఓ నాగేశ్వర్ నాయక్ తదితర అధికారులు ప్రజల నుంచి మొత్తం 122 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల





విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ నిర్వహించాలని ఆదేశించారు. అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కరించి, పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీ-ఓపెనింగ్‌కు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, మానవతా దృక్పథంతో సత్వర పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.

#### ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌తో సేవల నాణ్యత మెరుగుదల

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదుదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ సమస్యల పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ అందించేలా అవగాహన కల్పించాలని, ప్రజల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించి సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల శ్రీనివాసరావు మృతికి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నివాళి

### కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు



మాచర్ల అక్టోబర్ 05:(మహి న్యూస్): మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలం జమ్మలమడక గ్రామానికి చెందిన వైయస్ఆర్‌సీపీ సీనియర్ నాయకుడు మల్లెల శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జమ్మలమడక గ్రామానికి చేరుకుని శ్రీనివాసరావు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లెల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శ్రీనివాసరావు మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మల్లెల శ్రీనివాసరావుకు నివాళులర్పించారు.

## సామూహిక ఎలుకల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ

### వ్యవసాయ పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్

### రైతు సేవా కేంద్రాల ద్వారా గ్రామాల్లో విస్తృతంగా కార్యక్రమం



గుంటూరు, అక్టోబర్ 5: (మహి న్యూస్): వరి పంటకు ఎలుకల వల్ల కలిగే నష్టాన్ని నివారించేందుకు సామూహిక ఎలుకల నియంత్రణ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో సామూహిక ఎలుకల నియంత్రణకు సంబంధించిన వ్యవసాయ పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా గ్రామాల్లో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు కూడా సమష్టిగా భాగస్వాములై ఎలుకల నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎం. పద్మావతి మాట్లాడుతూ పొలాల్లో, గట్లపై, పోరంబోకు భూముల్లో ఉన్న ఎలుక బొరియలను గుర్తించి, ఒక్కో బొరియలో బ్రోమోడయోలిన్ మందు కలిపిన 10 గ్రాముల ఎరను వేసి మూసివేస్తామని తెలిపారు. ఎలుకల కారణంగా వరి పంటలో 10 నుంచి 40 శాతం వరకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. రైతులు బ్రోమోడయోలిన్ ఎలుకల మందు కలిపిన ఎరను రైతు సేవా కేంద్రాల ద్వారా ఉచితంగా పొందవచ్చని తెలిపారు. “సామూహిక ఎలుకల నియంత్రణను చేపడుదాం.. వరి పంటను కాపాడుకుందాం” అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి వివరించారు.

## ప్రతి ఇంటికీ సౌర విద్యుత్‌ను చేరువ చేయాలి

### సేవా సేతు అభియాన్ పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్ సాయికాంత్ వర్మ

### పీఎం సూర్య ఘర్ పథకంతో రూ.78 వేల వరకు సబ్సిడీ

గుంటూరు, అక్టోబర్ 5: (మహి న్యూస్): ప్రతి ఇంటికీ సౌర విద్యుత్‌ను చేరువ చేయడంతో పాటు రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ‘సేవా సేతు అభియాన్’ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ‘సేవా సేతు అభియాన్’ పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్--ముఫ్త్ బిజ్లీ యోజనలో భాగంగా సేవా సేతు అభియాన్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటి పైకప్పుపై సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన గృహ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందన్నారు.



#### రూ.78 వేల వరకు సబ్సిడీ

పథకం కింద అర్హత కలిగిన గృహ వినియోగదారులకు 1 కిలోవాట్‌కు రూ.30 వేలు, 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యానికి గరిష్ఠంగా రూ.78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. సేవా సేతు అభియాన్ క్యాంపుల ద్వారా పథకం అర్హతలు, దరఖాస్తు విధానం, సబ్సిడీ పొందే ప్రక్రియ, రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు, నెట్ మీటరింగ్ తదితర అంశాలపై ప్రజలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఈ క్యాంపుల్లో బ్యాంకర్లు, సౌర విద్యుత్ విక్రేతలు, ఏపీసీపీడీసీఎల్ అధికారులు పాల్గొని వినియోగదారుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు పథకానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందిస్తారని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి గృహ వినియోగదారుడు పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తన ఇంటినే విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రూఫ్‌టాప్ సౌర విద్యుత్ వినియోగంతో విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు స్వచ్ఛమైన, పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహించవచ్చని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని పేర్కొన్నారు. సబ్‌డివిజన్, జిల్లా స్థాయిలో సేవా సేతు కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి పథకం ప్రయోజనాలు అర్హులైన ప్రతి గృహ వినియోగదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజినీర్లు సి.హెచ్. రమేష్, సుధాకర్, కార్యనిర్వహణ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### పీజీఆర్ఎస్‌లో వచ్చిన సర్వే సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### ప్రతి ఫిర్యాదుదారుడితో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి





నరసరావుపేట, అక్టోబర్ 5: (మహి న్యూస్): రీ సర్వే పనులను నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల అధికారులను ఆదేశించారు. రీ సర్వేకు సంబంధించి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో (పీజీఆర్ఎస్) వస్తున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నరసరావుపేటలోని జిల్లా కలెక్టరేట్ గుర్రం జాషువా సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్--2026లో సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్షతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌డీవోలు, తహసీల్దార్లతో రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. పట్టాదారు పాస్‌పుస్తకాల వెరిఫికేషన్, రీ సర్వే ఐదో దశ గ్రామాల్లో పనుల పురోగతి, పీజీఆర్ఎస్‌లో వచ్చిన సర్వే సమస్యలు, మీ సేవ, ఏపీ సేవ లాగిన్‌లు, ఇళ్ల స్థల పట్టాల వెరిఫికేషన్, ప్లాట్ల మ్యాపింగ్, హైకోర్టు కేసులు, వాటికి దాఖలు చేసిన కౌంటర్లు, పెండింగ్ కౌంటర్లు, డీకేటీ భూములు, 22-ఏ, జల వనరుల భూములు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. వివిధ మండలాల్లో రీ సర్వేకు సంబంధించి చేపడుతున్న క్షేత్రస్థాయి పనులు, పెండింగ్ అంశాలు, లక్ష్యాల సాధనపై అధికారులతో చర్చించారు. రీ సర్వేలో ప్రతి ఫిర్యాదుదారుడితో తప్పనిసరిగా మాట్లాడాలని కలెక్టర్ సూచించారు. అధికారులు తమ వంతు చర్యలు తీసుకున్నప్పటికీ, ఫిర్యాదుదారులతో మాట్లాడకపోవడం వల్ల సమస్య పరిష్కరించలేదనే భావన ప్రజల్లో ఏర్పడుతుందని పేర్కొన్నారు. రీ సర్వేకు సంబంధించి నరసరావుపేటలో 193, ఎడ్లపాడులో 151, అచ్చంపేటలో 109, సత్తెనపల్లిలో 105 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు సచివాలయాల ద్వారా, ప్రజాప్రతినిధుల ద్వారా, రెవెన్యూ క్లినిక్‌లలో కూడా ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. వాటన్నింటినీ పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

#### భూముల చట్టాలపై అధికారులకు అవగాహన

సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్ష పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జీవో ఎంఎస్ నంబర్ 588 (రెవెన్యూ ల్యాండ్స్--1) -15.09.2026, అసైన్డ్ ల్యాండ్స్ ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్--1977, విలేజ్ సర్వీస్ ఇనాం భూములు, షరతులతో కూడిన పట్టా భూములకు సంబంధించిన అంశాలపై తహసీల్దార్లకు అవగాహన కల్పించారు. సమావేశంలో పులిచింతల డిప్యూటీ కలెక్టర్ లీలారాణి, నరసరావుపేట, సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల తహసీల్దార్లు, సర్వేయర్లు, సెక్షన్ సూపరింటెండెంట్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి చేసిన పనుల బిల్లులు తక్షణం అప్‌లోడ్ చేయాలి

### శుక్రవారం నాటికి ప్రక్రియ పూర్తి చేయాలి

### పల్లె పండగ 3.0 పనులను వెంటనే ప్రారంభించాలి: కలెక్టర్ సాయికాంత్ వర్మ

గుంటూరు, అక్టోబర్ 5: (మహి న్యూస్): వీబీజీ రామ్‌జీ పథకం కింద పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను శుక్రవారం నాటికి తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల ప్రగతిపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. వీబీజీ రామ్‌జీ పథకం కింద కొన్ని మండలాల్లో మంజూరైన పనులు ఇంకా ప్రారంభం కాకపోవడంపై ఎంపీడీవోలను కలెక్టర్ ప్రశ్నించారు. ముందుగానే పనులను గుర్తించినప్పటికీ ప్రారంభించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పల్లె పండగ--3.0 కింద మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. తాగునీటి నాణ్యత ప్రమాణాలకు ఎలాంటి విరుద్ధతలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

#### పీజీఆర్ఎస్ అర్జీలను సంతృప్తికరంగా పరిష్కరించాలి



